# పట్టణంలో మంచినీరు , డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

## అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు , పెన్షన్లు ఇవ్వాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్








కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,కొత్తగూడెం పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలను పరిష్కరించాలని హెడ్ ఆఫీస్ పార్కు నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఖాళీ బిందెలు , కుండలతో భారీ ప్రదర్శన నిర్వహించారు . ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ,ఏజే రమేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ మంచినీరు డ్రైనేజీ , కోతులు ,కుక్కల బెడద వంటి స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని స్తంభింప చేస్తామని ఆయన హెచ్చరిస్తూ , మున్సిపాలిటీలో కిన్నెరసాని మంచినీరు ప్రతిరోజు విడుదల చేయాలని ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయాలని ఆయన డిమాండ్ చేశారు . స్పందించిన మున్సిపల్ అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు , జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ ,టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు డి. వీరన్న , సందుకూరి లక్ష్మి , నందిపాటి రమేష్ , టౌన్ కమిటీ సభ్యులు జునుమాల నగేష్ , ఆలేటి శ్రీను ,నాగకృష్ణ ,సీనియర్ నాయకులు కే హెచ్ ప్రసాద్ , ఎస్ఎస్ రాజు , కొలిపాక వెంకటేశ్వర్లు , నాయకులు కుక్కల ముతేష్ ,శివ ,గిరి ,రమ , రామ్ చరణ్ ,సాహేబి , వెంకటేష్ స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా సింగరేణి ఉద్యోగి సొలగుడి వేణు గోపాల్ కి సన్మానం




ఇల్లందు( అర్బన్ ఎన్ 45దొడ్డ రాజు): సింగరేణి ఉద్యోగి, మృదు స్వభావి, మంచి మనిషి శ్రీ సొలగుడి వేణు గోపాల్ కి కాంగ్రెస్ నాయకులు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పింగళి నరేష్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం హొండా షోరూం, కరెంట్ ఆఫీస్ నందు "ఘన సన్మానం" ఏర్పాటు చేసి వేణుగోపాల్ సేవలు కొనియాడారు.. ఈ కార్యక్రమం లో సింగరేణి ఉద్యోగులు శెట్టి ఉపేందర్, తిరుమల రావు, బండి రాము, పగడాల చందు, పోతునురి మాధవ్, డాక్టర్ రవళి, పాలేపు సత్యనారాయణ, అముదాల సతీష్, రాజయ్య, పెద్దినేని హరినాథ్ బాబు, కాపు యువత, ఎంకె బుల్లెట్స్ సభ్యులు హాజరయ్యారు.



# పహాల్గం ఘటనను తీవ్రంగా ఖండించిన ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్




ఇల్లందు( అర్బన్ ఎన్ 45దొడ్డ రాజు) ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన జమ్మూ కాశ్మీర్లోని పహల్గాం లో  పాకిస్తాన్ తీవ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన అమరవీరులకు నివాళు లర్పించి కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీని స్థానిక జగదాంబ సెంటర్ నుండి ఆమ్ బజార్ మరియు మెయిన్ రోడ్డు మీదుగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి దేశభక్తిని చాటుకున్నారు వక్తలు మాట్లాడుతూ పర్యాటకులను అతి దారుణంగా హతమార్చిన తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, మరొకసారి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకునేలా చట్టాలు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అర్వేపల్లి రాధాకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవి కిరణ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, హరి హర క్షేత్రం ఆలయ కమిటీ డైరెక్టర్ కందె రమేష్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్స్ వ్యామసాని జనార్ధన్, జొన్నల ఉపేందర్ నాథ్ గుప్తా, ఇల్లందు వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు, ఆర్యవైశ్య మహాసభ లీగల్ అడ్వైజర్ తాటిపల్లి సుబ్బారావు, డాక్టర్ అర్వపల్లి రేవంత్, డాక్టర్ రాకేష్, కటకం బాలకృష్ణ, గౌరిశెట్టి నాగేష్, గౌరీశెట్టి కృష్ణ, ఎస్.ఎస్ శ్యామ్, నాగమల్ల జయశంకర్, తమ్మిశెట్టి నరసింహారావు,  యువజన నాయకుడు తల్లాడ సాయి కుమార్, జంగాల హరీష్, జంగాల శ్రీకాంత్, ఎలుగురి మల్లికార్జున్, పుల్లఖండ సుబ్బారావు, అర్వేపల్లి రాజేష్, కటకం ప్రసాద్, దివ్వెల సత్యం,  చారుగుండ్ల పూర్ణ, లగడపాటి సత్యనారాయణ, కురువెల్లి రాజేశ్వరరావు, బోల్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ సంజయ్ సింగ్వి కి విప్లవ జోహార్లు



ఇల్లందు( అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డ రాజు )సిపిఐ ( ఎం ఎల్ ) మాస్ లైన్ చంద్ర అరుణ ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యులు, ట్రేడ్ యూనియన్ సెంటర్ అఫ్ ఇండియా (టీ యు సి ఐ) ఆలిండియా ప్రధాన కార్యదర్శి, సుప్రీం కోర్ట్ న్యాయవాది కామ్రేడ్ సంజయ్ సింగ్వి నిన్న (23-4-2025)న రాత్రి 10గంటలకు ముంబైలో కాన్సర్ వ్యాధితో మరణించారనీ ఇల్లందు చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ ఇల్లందు ఏరియా కమిటీ ఆధ్వర్యంలోసంజయ్ సింగ్వి చిత్రపటానికి పూలమాలతో నివాళు లర్పించారు అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్ర అరుణ పాల్గొని మాట్లాడుతూ ప్రముఖ విప్లప కార్మిక నాయకుడు. అలానే అంతర్జాతీయ వ్యవహారాలనిపుణుడు, ఐకార్ (ఇంటర్నేషనల్ కోఆర్డినేషన్ కమ్యూనిస్ట్ ఆర్గనైజషన్స్ అఫ్ రెవల్యూషనరీస్) సభ్యుడేకాక దాని ఆసియా కోఆర్డినేటర్ కూడా.గత 40 సంవత్సరాలుగా కామ్రేడ్ సంజయ్ కార్మికోద్యమంలో, విప్లవ ఉద్యమంలో ముఖ్య పాత్ర వహిస్తున్నారు. అనేక కార్మికుల కేసులు వాదించడమే కాకుండా, సంఘటిత రంగం కార్మికులను ఉద్యమ బాటన నడిపాడు. సిపిఐ (ఎం ఎల్) ప్రజాపంథా, రివల్యూషనరీ ఇన్సియేటివ్, పీసీసీ సిపిఐ (ఎం ఎల్) ఈ మూడు పార్టీల ఐక్యతలో కూడా కీలక పాత్ర పోషించాడు. అలానే 2024 మార్చి 8,4,5 తేదీలలో ఖమ్మంలో జరిగిన ఐక్యతా మహాసభలో చురుకైన పాత్ర వహించాడు.కామ్రేడ్ సంజయ్ మరణం భారత కార్మికోద్యమానికి, విప్లవ ఉద్యమానికి, ప్రత్యేకించి సిపిఐ( ఎం ఎల్) మాస్ లైన్ పార్టీకి తీరని లోటు.కామ్రేడ్ సంజయ్ సోషలిజం, సంపూర్ణ స్వేచ్ఛా, స్వతంత్ర భారతవని కోసం పోరాట బాట ఎంచుకున్నాడు. నవ, సోషలిస్ట్ భారతావని నిర్మాణం కోసం కలలు కన్నాడు.ఆయన ఆశయాలు సాధించడానికి కృషి చేయడమే ఆయనకు అర్పించే నివాళి.కామ్రేడ్ సంజయ్ కు విప్లవ జోహార్లు అర్పిస్తూ, ఆయన కుటుంబానికి సంతాపం, సానుభూతిని తెలియ చేసారు, టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు సంజయ్ చిత్రపటానికి పూలమాలతో జోహార్లు అర్పించారు ఈ కార్యక్రమంలో సంజీవ్ మహేష్ నందు సదా సంపత్ బాజీ రాము శ్యామ్ పేద్దులయ్య బాలాజీ తదితరులు జోహార్లు అర్పించారు